## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం: మంత్రి వివేక్



2

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 30, అక్టోబర్ 2025
పేజీలు 4

జూబ్లీహిల్స్ నియోజకవర్గం

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా

# ఇంటింటి ప్రచారం

## నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ప్రచారం



జూబ్లీహిల్స్/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో, భారీ వర్షం కురుస్తున్నా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచార యంత్రాంగం ఉత్సాహంగా సాగుతోంది. ఈ క్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు ప్రాంతీయ నాయకులతో కలిసి యశస్వినిరెడ్డి ప్రజలను కలుస్తూ, చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ అన్న మాత్రమే.. ఆయన యువ మిగతా 2లో..



## డీసీసీ మద్దతు

# ఆయనకే?

- సీఎం, మంత్రి, ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు సంతకాలు చేసినట్లు ప్రచారం
- డిసిసి ఎంపికలో ముఖ్యుల సంతకాలను చూయించిన కీలక ప్రజా ప్రతినిధి
- విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే వర్గీయులు

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-అక్టోబర్ 29:

వనపర్తి డిసిసి ఎంపికలో ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభ్యర్థికే మార్గం సుగమం అంటూ పుకార్లు, షికార్లు కొడుతున్నాయి. ఎమ్మెల్యే ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గంలో పలువురు నాయకులు డిసిసి అధ్యక్ష పీఠం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిని నమ్ముకుని ఉన్న క్యాడర్ మద్దతుదారులు సైతం డిసిసి పోరుకు తలపడ్డారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14న ఏఐసీసీ పరిశీలకులు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి నేతృత్వంలోని బృందం కార్యకర్తలు, పోటీకి తలపడే నాయకుల మిగతా 2లో..





# వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం



(మొదటి పేజీ తరువాయి)

నాయకుడు, ప్రజలకు చేరువైన వ్యక్తి కాబట్టి ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అన్న గారికి వేసి, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను అని పిలుపునిచ్చారు. వర్షం, కష్టాలు, పరిస్థితులు ఏవైనా ఉన్నా కాంగ్రెస్ కార్యకర్తలు వెనుదిరగడం లేదు. ఇది ప్రజా విశ్వాసానికి నిదర్శనం. ప్రజలు ఈ సారి నవీన్ యాదవ్ గారికి స్పష్టమైన మద్దతు ఇవ్వబోతున్నారు అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని నినాదాలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు.



# డిసిసి మద్దతు ఆయనకే?

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలు, పార్టీలో పని చేస్తున్న అనుభవాన్ని, సమర్ధతను అంచనా వేసి నివేదిక అందించారు. అయితే ఈ నివేదిక ఏఐసీసీ వర్గానికి పరిశీలకుల ద్వారా చేరిందో లేదో తెలియదు గాని వనపర్తిలో మాత్రం ఆయనకే డీసీసీ అనే ప్రచారం బలపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎక్సైజ్, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) తదితరులు ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించిన అభ్యర్థికే మద్దతు తెలిపారని ఇందుకు సంబంధించిన ఆయా నాయకులు, డిసిసి ఆమోదం కోసం రూపొందించిన దస్త్రంపై ఇనిషియల్ (సంతకం) వేసినట్లు పార్టీలో ఎమ్మెల్యేకు సన్నిహితంగా ఉన్న కొందరు నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచార నేపథ్యంలో చిన్నారెడ్డి వర్గం నుంచి డీసీసీకి తలపడిన ఆశావహులు కొందరు డీలాపడగా మరికొందరు మాత్రం మైండ్ గేమ్ స్టంట్ లో భాగంగానే కొందరు నాయకులు అనవసర ప్రచారానికి పాల్పడుతున్నారని కొట్టిపారేస్తున్నారు. రోజురోజుకు వనపర్తి డిసిసి అభ్యర్థిపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఏఐసీసీ పరిశీలకులు ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి నుండి కీలక నాయకులు సంతకాలు చేసిన ప్రతి స్థానికంగా ఎలా ఉంటుందని ఇంకొందరు వ్యాఖ్యానిస్తుండగా మరికొందరు మాత్రం నివేదిక ఇచ్చిన తొలి రోజుల్లోనే ముఖ్యులు ఆమోదం తెలిపిన సంతకాల ప్రతిని స్వయంగా ఎమ్మెల్యే మేగారెడ్డి తమకు చూయించారని ఘంటాపతంగా చెబుతుండడంతో డిసిసి పీఠం ఎమ్మెల్యే  చెప్పిన వ్యక్తికేనా అనే చర్చ తాత్కాలికంగా స్థానిక కాంగ్రెస్ నాయకులను తికమక పెడుతుండగా ధీమాగా ఉన్న నాయకునికి మాత్రం మాకు తిరుగులేదని ధీమాతో ఉన్నట్లు కనిపిస్తోంది. ఏమైనాప్పటికీ ఏఐసీసీ నుంచి తుది నిర్ణయం వచ్చేంతవరకు మైండ్ గేమ్‌లు, కన్ఫ్యూజన్ రాజకీయాలకు డిసిసి ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ లో కామన్‌గా కనిపించబోతోంది.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ ఖాయం : మంత్రి వివేక్

- **నన్ను ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్**

జూబ్లీహిల్స్ (హైదరాబాద్), (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 29:

జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్ పేట్ డివిజన్ డిలాక్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ మైనార్టీ గురుకుల చైర్మన్ ఫహీం కురేషి  ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం ఎమ్మెల్సీ అజారుద్దీన్  జహీరాబాద్ ఎమ్మెల్యే ఉజ్వల్ రెడ్డి  మెదక్ నర్సాపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజిరెడ్డి కార్పొరేటర్ ఫారాజ్  ఇతర మైనార్టీ నాయకులు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..పెద్ద ఎత్తున హాజరై సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు గడచిన పదేళ్లలో ఎదురైన అన్యాయాలను గుర్తుచేస్తూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొ న్నారు. ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. స్థానిక ప్రజలు కూడా విస్తృతంగా హాజరై నాయకులను ఆత్మీయంగా ఆహ్వానించారు. నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో  జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్  భారీ మెజార్టీతో  గెలిపించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నాయకులు పిలుపునిచ్చారు.






# ప్రకృతి కన్నెర్ర చేసింది అన్నదాతకు కన్నీరు మిగిల్చింది



**-మొంథా తుఫాన్ దాటికి నిండా మునిగిన రైతులు**

**:-అప్పుల పాలు అయ్యామంటున్నా కౌలు దారులు**

**:-ఇక ప్రభుత్వమే అదుకోవాలని వేడుకోలు**

**వేములపల్లి అక్టోబర్29(ఫోకస్ న్యూస్)**

ప్రకృతి రైతుపై పగ పట్టిందా అన్నట్టు మొన్నటి వరకు బస్తా యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు ఇప్పుడు ప్రకృతి దాటికి అసలుకే రోడ్డున పడే పరిస్థితిఏర్పడింది.బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ వల్ల రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దాటిటి వేములపల్లి మండలంలో చాలా వరకు చేతికి వచ్చిన పంట నీట మునిగింది.నీట మునగడమే కాకుండా ఏపుగ పెరిగిన వరి అడ్డం పడడంతో రైతు దిక్కు తోచని పరిస్థిలో ఉండి పోయాడు.పంట కోత దశకు రావడంతో కొద్దాం అనుకునే లోపే అనుకోని తుపాన్ పిడుగులా పడడంతో వరి బురద నీటిలో మునగడంతో వాటిని ఎలా కోత కోపియాలో దాన్యం బయటికి ఎలా తేవాలో తెలియక అన్నదాత తలలు పట్టుకుంటున్నారు.కళ్ళ ముందే పంట ఆగమైతుంటే చూసి ఇలా అయితే వ్యవసాయం చేస్తే రైతుకు ఆత్మహత్యలే శరణ్యం అని గోడున విలపిస్తున్నారు అలానే మొంథా తుఫాన్ కౌలు రైతును మరీ దారుణంగ దిగాలు తీసేలా చేసింది.జీవన విధానంలో ఎంతోకొంత కుటుంబ అవసరాలకు వెనుకేసుకోవాలి అని ఆశతో ఎంతో కొంత అప్పు చేసి అంతో ఇంతో పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తే కోత దశకు వచ్చిన పంట తుఫాన్ దాటికి మొత్తం నేలకు పడి ధాన్యం మొలకేత్తేపరిస్థితి ఏర్పడడంతోకౌలు రైతుదిగాలు చెందుతున్నాడు.కౌలు ఇచ్చినా వారికికౌలు,అప్పులు ఇచ్చిన వారికి అప్పులు ఎలా కట్టాలో తెలియక కన్నీటి పర్యంతంఐతున్నారు.రైతులు మరియు కౌలు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తుఫాన్ దాటికి నష్ట పోయిన పంటను పరిశీలించి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందేలా చూడాలని వేడుకుంటున్నారు.



## మొంథా తఫాన్ వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

**మిర్యాలగూడ అక్టోబర్ 29(ఫోకస్ న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా మొంథావర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంట నీటిపాలై అన్నదాతలు కన్నీటి పర్వతం అవుతున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి పెంచుకున్న వరి పత్తి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేల రాలిపోతున్న వరి పంటను చూసి రైతు కన్నీటి పర్యంతం అయి-ఎతున్నారని నష్ట పోయిన పంటకు ప్రభుత్వం సర్వే చేసి నష్టపరిహారం అందించి రైతుని ఆదుకోవాలని ఆయన అన్నారు.వరి కోతల సమయంలో వచ్చిన ఈ తుఫాను ప్రభావం వల్ల రైతులు తీవ్ర నష్టపోయారని అన్నారు కష్టపడి ఆరు నెలలుగా చెమటోడ్చి పండించిన పంట నేలపాలు అవ్వడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారనారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని కాబట్టి తక్షణమే నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు

## ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**-వెల్టూరు, మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లు అన్నారు. బుధవారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మెగారెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి స్వరణ్ సింగ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా మొత్తంలో మొదటి విడతగా 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 170 కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 218 కేంద్రాలు, మెప్మా ద్వారా 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు స్వరూప, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు రఘు ప్రసాద్, కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘుపతిరావు, బి. కృష్ణ, ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, లక్కాకుల సతీష్ కుమార్, సత్యశీల రెడ్డి, పెద్దమందడి ఏపిఎం సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డికి పలువురు ఘన సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షులు గంజాయి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దేవన్న యాదవ్, మున్నూరు జయకర్, యాదగిరి, అజీమ్ తదితరులు బుధవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆదిత్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తనయుడు డాక్టర్ ఆదిత్య రెడ్డికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా అత్యున్నత పదవి లభించింది. ఈ మేరకు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి చేతులమీదుగా ఈ నెల 28న నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## హరీష్ రావుకు ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శ

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ అక్టోబర్. 29

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి చేరుకొని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు చిత్రపటానికి పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. తండ్రి మృతితో తీవ్ర దుఃఖంలో ఉన్న హరీష్ రావు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. . సత్యనారాయణరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అకాల వర్షానికి ఆగమైన రైతాంగాన్ని ఆదుకోవాలి



### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

వేములపల్లి అక్టోబర్ 29(ఫోకస్ న్యూస్)

మండల వ్యాప్తంగ వివిధ గ్రామాలలో అకాల వర్షానికి వరి పంట అడ్డం పడడంతో ఈ సందర్బంగ పొలాలను సిపిఐ(ఎం) పార్టీ బృందం మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పరిశీలించారు.ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ వేములపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మొంథా తుఫాను తాకిడికి రైతాంగం నాటిన వరి పొలాలు 80%నేలకొరకడం జరిగినదని దీనితో రైతాంగం పూర్తిగా నష్టపోవటం జరిగిందని, దీనితో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వ అధికారులు సర్వే చేసి పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని అన్నారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన,రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# జోరు వానలోనూ ఆగని కర్తవ్యం

### రాయపర్తి పంచాయతీ సెక్రటరీ వినోద్ కుమార్ ఆదర్శనీయం గ్రామం లో ఎక్కడా నీరు నిలవకుండా గొడుగు పట్టి పనులు పర్యవేక్షించిన పంచాయతీ కార్యదర్శి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి:మచ్చ శ్రావణ్ రాయపర్తి అక్టోబర్ 29





ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, రాయపర్తి గ్రామ పంచాయతీ సెక్రటరి వినోద్ కుమార్ అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించారు వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో, ఆయనే స్వయంగా పంచాయతీ సిబ్బందిని వెంటబెట్టుకుని, మురికి కాలువల (డ్రైనేజీలు) శుభ్రతను పర్యవేక్షించారు సాధారణంగా వర్షం వస్తే పనులు ఆగిపోతుంటాయి. కానీ వినోద్ కుమార్, వర్షం ధాటిని పట్టించుకోకుండా, సిబ్బందితో కలిసి రోడ్లపైకివచ్చి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేలా చర్యలు తీసుకున్నారు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో, వర్షపు నీరు నిలిచి దోమలు పెరిగి అనారోగ్యాలు ప్రబలకుండా ఉండేందుకు, కాలువల్లో నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న అడ్డంకులను తొలగించారు సెక్రటరీయే ముందుండి పని చేయడంతో, పంచాయతీ సిబ్బంది కూడా రెట్టింపు ఉత్సాహంతో శుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినోద్ కుమార్ తీసుకున్న ఈ తక్షణ చర్యల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, "ప్రజల సంక్షేమం పట్ల సెక్రటరీకి ఉన్న నిబద్ధత అభినందనీయం" అని కొనియాడారు ప్రమాదకర పరిస్థితుల్లో కూడా వ్యక్తిగత సౌకర్యాన్ని పక్కనపెట్టి, ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం సెక్రటరీ వినోద్ కుమార్ చూపిన చొరవ, ఇతర అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు పేర్కొన్నారు.

# మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు

### రహదారులు, పంటలు జలమయం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 29



మొంథా తుపాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా ఆకాశం నిండా మబ్బులు కమ్ముకుని మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిశాయి. వం-ఁణుడి దయతో ఒక్కసారిగా వర్షపాతం పెరగడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక గ్రామాలు వరద ముంపు ముప్పులో ఉన్నాయి. గ్రామాల మధ్య రహదారులు చెరువుల్లా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

పెద్దవంగర చెరువు మత్తడి దుంకుతూ అలుగు పారుతోంది. చెరువు పైపైన నీరు ప్రవహిస్తుండటంతో పెద్దవంగర %-% ఎక్స్ రోడ్డు, పెద్దవంగర %-% రామచంద్రు తండా, పోచంపల్లి %-% గంట్లకుంట, ఉప్పరగూడెం %-% తొర్రూరు మార్గాల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనదారులు, పాదచారులు ఆ మార్గాల్లోకి వెళ్లడానికి భయపడుతున్నారు. చెరువులు, వాగులు పొంగిపొర్లడంతో పంట పొలాలు మునిగి నష్టపోయాయి.

మండలంలోని బొమ్మకల్లు, కోరిపల్లి, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం, చిట్యాల గ్రామాల పరిసరాల్లో వరద నీరు పొలాల్లోకి చేరింది. వరి, పత్తి పంటలు నీట మునిగిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరా కూడా అంతరాయమైంది.

మండల తహసీల్దార్ మహేందర్ మాట్లాడుతూ..

మొంథా తుపాన్ ప్రభావంతో మండలంలో సగటు 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పరిస్థితిని జిల్లా అధికారులకు నివేదించాం. గ్రామ పంచాయతీ అధికారులు, విఆర్ఓలు నష్టాలను అంచనా వేస్తున్నారు" అని తెలిపారు. ఆయన ప్రజలను జాగ్రత్తగా ఉండాలని, వాగులు, చెరువుల దగ్గరగా వెళ్లవద్దని సూచించారు.

ప్రస్తుతం వర్షం కారణంగా రాత్రివేళల్లో గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# నీటి పాలైన పంటలకు నష్టపరిహారం అందించాలి

### బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల లింగయ్య గౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 29(ఫోకస్ న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈమెయిల్ ద్వారా లేఖ రాసి బుధవారం విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్ వివరాలోకి వెళితే గత రొండు రోజులుగా నల్గొండ జిల్లా వ్యాప్తంగ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలై అన్నదాతలు కన్నీటి పర్వతం అవుతున్నారని నీటి పాలైన పంటలకు నష్టపరిహారం అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసి ఈమెయిల్ ద్వారా పంపినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కోత దశకు వచ్చిన వరిచేలు నేల వారుతుండగా వరి మరియు పత్తి తడిసి నానీ రంగు కోల్పోతుందని ఆరుగాలం కష్టపడి రైతులు ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి పంట కోసం ఎదురుచూస్తున్నారని పంట చేతికి వచ్చే సమయానికి ఇలా జరగడంతో రైతులుకు పెట్టిన పెట్టుబడులు కూడా వెళ్లడం లేదన్నారు కావున ప్రభుత్వం తడిసిన ధాన్యానికి, పత్తికి మద్దతు ధర కల్పించడంతో పాటు నీటి పాలైన వరి పంటలకు నష్టపరిహారం ఆద్దించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

